# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : పెంచికలపాడు MANDAL : గద్వాల్ DISTRICT : జోగులాంబ గద్వాల్

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | G. Akhila | 20033024445527 | BSC (B2C) T/m IIIrd |
| 2. | G. Parusha Ramudu | 20033024445533 | BSC (LS) IIIrd |
| 3. | Rajeshwari | 20033024445577 | BSC (LS) IIIrd |
| 4. | Anand | 20033024129509 | BA IIIrd yeard |
| 5. | U. Bheemesh | 20033024129753 | BA IIIrd year |

SUPERVISOR : Haseena bee

Sri. J. Bikya Naik :
(College Coordinator)

Sri. M H Nagabhushanam :
( Dist Coordinator)

Principal
Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

# మన ఊరు మన చరిత్ర

గ్రామం :- పెంచికల పాడు

మండలం :- గద్వాల

జిల్లా :- జోగులాంబ గద్వాల జిల్లా


Name of the student :- G. Akhila

College :- MALD Govt Degree college

Roll Number :- 20033024445527

Mobil Number :- 6303625561

Groop :- BSc (BZC) T/M.

మా గ్రామం పెంచికలపాడు. గట్టు మండలం, జోగులాంబ గద్వాల జిల్లా. మా ఊరిలో 750 ఇండ్లు ఉన్నాయి. అందులో పురుషులు 960 మంది మరియు స్త్రీలు 1150 మంది మొత్తం 2110 మంది ఉన్నారు. ఇందులో 1650 మంది ఓటర్లు ఉన్నారు. మా గ్రామం సరిహద్దు గ్రామాలుగా గట్టు, ఆరగిద్ద, మద్దెలబండ, ఆలూరు ఉన్నాయి.

1) భౌగోళిక నైసర్గిక స్వరూపం :-

i) జల వనరులు :-

మా ఊరిలో నదులు, కాలువలు లేవు. మా ఊరి బయట ఒక చెరువు ఉంది. దాని నుండి వాగులు పారుతాయి. ఆ వాగులు పారడం వల్ల వ్యవసాయానికి కావలసిన నీటి సదుపాయం లభిస్తుంది. మా ఊరి చెరువు నుంచి పారే వాగు పెద్ద చెరువు అయిన సకరమ్మ చెరువులో కలుస్తుంది. చెరువులే కాక మా ఊరిలో బావులు ఉన్నాయి. ఊరి బయట ఒక పెద్ద బావి ఉంది. అందులో ఎప్పుడు నీళ్ళు ఉంటాయి. దానిని దావరబావి అంటారు. అలాగే మా ఊరిలో బోర్లు ఉన్నాయి. వ్యవసాయ రైతులు మా ఊరి ప్రక్కన్న మద్దెలబండనుండి వెళ్ళే కాలువ నుండి పైప్‌లైన్ వేసుకొని నీటిని పొందుతారు. వ్యవసాయానికి మద్దెలబండ ప్రక్కన ఉన్న కాలువ ఎంతో ఉపయోగపడుతుంది.



ii) వనరులు :-


మా ఊరిలో అడవులు, కొండలు, గుట్టలు లేవు. మా ఊరిలో అంత వ్యవసాయ యోగ్యకరమైన భూమియే. మిగతాది నివాస ప్రాంతం. వ్యవసాయ భూమిలో ఎర్రనేలలు, నల్లనేలలు, ఇసుకపాలు వంటి భూములు ఉన్నాయి.

2) చారిత్రక అంశాలు :-

* మా ఊరి ప్రక్కన ఉన్న అరగిద్ద ప్రాంతంలో సోమనాద్రి అనే రాజు తన శత్రువులతో యుద్ధంచేస్తూ అది మధ్యలో ఆగిపోవడంతో అక్కడినుండి కొందరు వచ్చి ఇక్కడ స్థిరపడటం వల్ల ఇక్కడ ఊరు ఏర్పడింది. మా ఊరికి పందికలపాడు అనే పేరు రావడానికి ఎలాంటి ప్రత్యేక కారణాలు లేవు.

* మా ఊరిలో ఆంజనేయస్వామి గుడి ఊరి మధ్యలో ఉంది. అక్కడే శివాలయం మరియు వాల్మీకి గుడి ఉంది. ఈ మధ్యనే వాల్మీకి గుడి కట్టారు. మా ఊరిలో కరెమ్మ, మారెమ్మ, సుంకులమ్మ, తాయమ్మ, రక్తమాసమ్మ, బోసమ్మ, చౌడమ్మ అనే 7 శక్తులు ఉన్నారు. వారే ఊరిని రక్షిస్తారని ఇక్కడి ప్రజల నమ్మకం. అలాగే ఊరి బయట అడవిలో శ్రీనివాస రెడ్డి అనే ఒక రైతు యొక్క పొలంలో ఆంజనేయ స్వామి గుడి ఉంది. అక్కడికి ఎక్కడినుండో ప్రజలు దర్శించుకోవడానికి వస్తారు. కాని విచిత్రమేమిటంటే ఆ పొలం రైతు అక్కడికి యెవర్ని రానివ్వడు. పూజలు చేయనివ్వడు. అక్కడ ఉన్న ఆంజనేయ స్వామికి చాలా మహిమలున్నాయని ఊరిలో నమ్ముతారు. అలాగే








అక్కడ నిధులు ఉన్నాయని ప్రజలు అంటున్నారు. అందుకే ఆయన పూజలు చెయ్యనివ్వడం లేదని అంటున్నారు. మా ఊరికి పొద్దులో గుండురంగస్వామి అనే ఆలయం ఉంది. మా ఊరిలో ఎవరి పెళ్లి జరిగిన అక్కడే జరుగుతుంది. ఇది ఆలయంలాకాకుండా రాళ్లతో ఉంటుంది. అక్కడ కళ్యాణ మండపం కూడా కట్టించారు. అక్కడ ఎప్పుడు కోతులు ఉంటాయి. అది ఒక గుహలాగా ఉంటుంది. ఈ మధ్యలో 2022 octomber లో బసవన్న గుడిని కట్టించడం జరిగింది. అక్కడ గడస్థంభం లేవు. ఇవి మా ఊరి ఆలయాలు.

* మా ఊరిలో శాసనాలు, పాటుదిబ్బలు, పాత నిర్మాణాల అవశేషాలు లేవు.

* మా గ్రామంలో చదువుకున్న నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు. అందరు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతారు. కొందరికి వ్యవసాయంకి పొలంలేని వారు. కూలి పనులకు వెళ్తారు. చాలా మంది ఊరిలో పనులేక వేరే ఊరికి ఆటోల్లల్లో కూలికి వెళ్తారు. అందరు వ్యవసాయం చేసేవాళ్లే.

3) ఆర్థిక అంశాలు :-

మా ఊరిలో వరి, ప్రత్తి, పొగాకును ఎక్కువగా పండిస్తారు. వాటితోపాటు మొక్కజొన్న, దోస, మిరప, టమాట వంటి పంటలను సాగుచేస్తారు. మా గ్రామంలో భూమికి తగిన పంటలను వేస్తారు. ఎక్కువగా వరిని పండిస్తారు.

⇒ మా ఊరిలో కొందరు కుండలను చేసే కుమ్మరి వాళ్లే ఉన్నారు. పెద్ద వాళ్ళు వాళ్ళ వృత్తిని ఇప్పటి వరకు కొనసాగి

ఇస్తున్నారు. విద్యుత్ సౌకర్యంలేని కాలంలో ప్రజలు లాంతలను ఎక్కువగా పెట్టుకునే వాళ్ళు. వారు బావులనుండి బిందెలతో నీరు మోసి చెట్లకు పోసేవారంట. అలా కష్టపడి పండించే వారు.

* అప్పటి కాలంలో ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్ళ పెంపకం ఎక్కువగా ఉండేది. అప్పుడు ఆవులను, ఎద్దులను ఇంట్లోనే కట్టేసుకొని ఉండేవారు. దొడ్లలో పశువులను కట్టేసి అక్కడనే ఇంట్లో ఒకరు పడుకొనేవారంట. కాని ఇప్పుడు పశువుల పెంపకం ఎక్కువగా లేదు. అప్పుడు ప్రతి ఇంటికి పశువులు ఉండేవి. కాని ఇప్పుడు ఊరిలో ఎవరికో ఒకరికి పశువులు ఉన్నాయి. అప్పుడు పాలకు కొనవలేదు. ఇప్పుడు మా గ్రామంలో అందరు పాల పాకెట్లను వాడుతున్నారు. అందరు వాడడం వల్ల పాలు తెల్లనుకూడా మా గ్రామంలో పెంచరని గ్రామ పెద్దలు దుకాణాలపై ఆధారపడుతున్నారు. అలాగే గొర్రెల పెంపకం ఇప్పటికి ఎక్కువగానే ఉంది. మేకల పెంపకం తగ్గిపోయింది. కోళ్ళను ఎక్కువగా ఇప్పుడు పెంచటం లేదు. ప్రజలు కోళ్ళను పెంచడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువగా ఉంది అని పెంచడంలేదు అన్నారు.

* పాఠశాలలో ఈ సంవత్సరంలోనే విద్యుత్ సౌకర్యంను ఏర్పాటుచేశారు. అలాగే పాఠశాలకు రంగు వేయించారు. పాడైపోయిన బాత్రూమ్‌లను పడకొట్టి కొత్తవి కట్టించారు. వాటర్ ట్యాంక్ సౌకర్యంను పాఠశాలలో కల్పించడం జరిగింది. మా గ్రామంలో 1–7 తరగతి వరకు మాత్రమే ఉంది.

* మా గ్రామంలో 2020 సంవత్సరంలోనె వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ నెలకు ఒకసారి ఆ దీపాలను చెక్ చేపించి చాలా మార్పు చేయిస్తున్నారంట. మా ఊరిలో దారిలో మొత్తం వీధి దీపాలు ఉన్నాయి.

* పాఠశాలలో విద్యుత్ సౌకర్యంను కల్పించారు. ఇప్పటికి విద్యుత్ సౌకర్యం ఉంది. ప్రతి రూములో fan and Lights ఉన్నాయి. అలాగ మైకులు కూడా ఉన్నాయి. morning సమయంలో ప్రార్థనను మైకులో వినిపిస్తామని ప్రస్తుతం తెలియపరిచారు.

* మా ఊరిలో మొక్కజొన్న తోటలు, మామిడి తోటలు, పామాయిల్ తోటలు, సపోట తోటలున్నాయి. ఇవి ఆర్థికంగా చాలా ఉపయోగం. మా ఊరిలో వ్యవసాయం చేస్తారు. అలాగే ఊరి మధ్యలో చాకలివాళ్ళు చె. లేపడం వంటి పనులు చేస్తారు.

* మా ఊరిలో సంక్రాంతి, దసర, ఉగాది, దీపావళి పండుగలను చేస్తారు. దీపావళి చెయ్యనివాళ్ళు గౌరి పూర్ణిమను చేస్తారు. దీపావళి రోజు అందరు దీపాలను ఇంటి ముందు వెలిగించి పాపలను తొలగించమని దేవుణ్ణి ప్రార్థిస్తారంట. మా గ్రామంలో ముదిరాజువాళ్ళు క్రిస్మస్‌ను చాలా బాగా చేస్తారు.

* మా గ్రామంలో అప్పుడు ఎక్కడ చూసినా దిబ్బలు, చెత్త కుప్పలు ఉండేవి. అప్పుడు ఎవరి ఇంటికి బాత్రూములు ఉండేవి కావు. గ్రామం అపరిశుభ్రంగా ఉండేది. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేసేవారు. కాని ఇప్పుడు పారిశుద్ధ కార్మికులను ఎన్నుకున్నారు. ప్రతిరోజు ప్రత్యేకమైన వ్యాను మొత్తం చెత్తను తీసుకెళ్తున్నారు. చెత్తకు చెత్తదిబ్బలు లేకుండా గ్రామపెద్దలు చూస్తున్నారు. పారిశుద్ధ కార్మికులు రోడ్లపై చెత్త వేయకుండా ఉండకుండా శుభ్రంచేస్తున్నారు. మా గ్రామంలో ప్రతి ఇంటికి బాత్రూములు కట్టించారు. వ్యక్తులమధ్య కూడా పరిశుభ్రత ఏర్పడింది.

* అప్పుడు జీవన గతులు చాలా దారుణంగా ఉండేవి. ఒక పూట అన్నం కోసం ఒక రోజంతా ఎదురుచూసేవాళ్ళంట. అన్నం దొరికేది కాదంట. అప్పుడు అందరు గటక తాగి, బియ్యం రొట్టెలు తిని జీవనం సాగించేవారంట. అందరు ఒకటిగా పస్తులు ఉండేవారంట. కాని ఇప్పుడు తినలేనన్ని బస్తాలు ధాన్యం ఇంట్లో పెట్టు కట్టుకునేంత పండుతుందని ప్రజలు సంతోషాన్ని వ్యక్తంచేస్తారు. ఇప్పుడు తినడానికి కరువులేదు. ఇప్పుడు అదా అన్నం ఎక్కువయ్యి చల్లుతున్నాము అని అంటున్నారు. అలాగే చేసే వృత్తుల మధ్య సమన్వయం కూడా చాలా బాగుంది.

## సామాజిక అంశాలు :-

పెంచికలపాడు గ్రామంలో బోయ, తెలుగు, కుర్వ, మాల, మాదిగ, కాపు, వడ్డె, కుమ్మరి, మైనారిటీ వంటి కులాలు ఉన్నాయి. మా ఊరిలో కులాల మధ్య వ్యత్యాసాలు చూపించరు. అహంకార భావంతో మాట్లాడరు. చిన్న కులాల వారు పెద్ద కులాల వారికి చాలా గౌరవం ఇచ్చి మాట్లాడుతారు. వరుసవావిడలకు మా ఊరు బంధువుగా ఉంది అంటున్నారు. ప్రతి ఒకరు కులంతో సంబంధం లేకుండా వరుసలు కలుపుకొని మాట్లాడుతారు. అందరు ఏ పనిచేసిన కలిసి వెళ్ళివస్తారు. ఇంటి పక్కల ఉన్నవారు చాలా కలుపుగోలుగా మాట్లాడుకుంటారు. ప్రేమాభిమానాలు ఎక్కువగా ఉన్నాయి మా గ్రామంలో. సినిమాల్లో ఎలా ఉంటారో పల్లెలు అలాగే మా గ్రామంలో కుల మత భేదాలు లేకుండా పలకరించుకుంటారు. గ్రామంలో అందరు చాలా బాగా పలకరించుకుంటారు.

## సాంస్కృతిక అంశాలు :-

మా ఊరి గ్రామంలో జనవరి నెలలో చౌడమ్మ జాతరను అంగరంగ వైభవంగా జరుపుతారు. చౌడమ్మ అవ్వ ఒక శక్తి. అందరు అవ్వకు పొట్టేలును బలి ఇస్తారు. జాతరకు ఒక రోజు ముందు రాత్రి ఉత్సవాలు మొదలవుతాయి. రాత్రి పొట్టేలును నరికి అమ్మవారికి బలి ఇస్తారు. రాత్రంత వాటిని నరుకుతారు. ఉదయాన్నే అమ్మవారికి పూజలు చేసి తయారుచేస్తారు. ఊరిలో అందరు బంధువులతో వెళ్ళి అమ్మవారిని దర్శించి పొట్టేలును బలి ఇస్తారు. ఊరంత పండుగగా ఉంటుంది. ఊరిలో జాతరకు వచ్చిన వాళ్ళు, ఊరిలో ఉన్న వాళ్ళు కొత్త బట్టలతో

ఆ ఊరు చాలా వైభవంగ ఉంటుంది. తరువాత రాత్రు రాత్రి హరికథ అనే నాటకాన్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో మా ఊరివాళ్ళే పాత్రలను వహిస్తారు. అందరు చిన్న, పెద్ద, ముసల వాళ్ళు అందరు రాత్రంత నిద్రపోకుండా హరికథ చూసి ఆనందిస్తారు. తరువాత రాత్రు రాత్రి డాన్సు ప్రోగ్రామం ను ఏర్పాటుచేస్తారు. ఇందులో చిన్నపిల్లలు చాలా అందంగా డ్యాన్సును చేస్తారు. మంచిగా డ్యాన్సు చేసిన వాళ్ళకి పెద్ద వాళ్ళు వారికి తోచిన డబ్బును బహుమానంగా అందిస్తారు. అందరు చాలా బాగా డ్యాన్సు చేస్తారు. దానికి ఒక నెల ముందు నుంచే preparation జరుగుతుంది. ఊరిలో జాతర పడి ఆడవాళ్ళు అందరు కొత్తల్లో వారి చీరలతో అందరు కళగా ఉండి జాతర ఉత్సవాలను జరుపుతారు.

జాతరలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తారు. ఇందులో మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఉంటాయి. వాటిలో మొదటి బహుమతి ఎక్కువగా మా ఊరికే వస్తూఉండటం ప్రత్యేకం. అప్పుడు జాతర జరిపిన తరువాత ఎద్దుల బండ పోటీ పెడ్తారు. ఎవరి ఎద్దులతో బండను తక్కువ సమయంలో ఎక్కువ దూరం తీసుకెళ్తారో వారే గెలిచినట్లు. వాటికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను నిర్ణయించేవారు. కాని మూడు సంవత్సరాలనుండి దాన్ని ఆపేసారు అంటున్నారు. మూగ జీవాలను హింసించి వాటితో పోటీలను నిర్వహిస్తున్నారని పోలీసులు ఆపేశారని గ్రామపెద్దలు చెప్తున్నారు.

ఎద్దులబండికి ఒక గాలిని తీసివేసి గిరక పోటీలని నిర్వహిస్తారు. ఈ పోటీలని నిర్వహించడానికి ఒక ప్రత్యేక వ్యక్తిని అప్పగిస్తారు. పోటీలలో కూడా గెలిచిన వాళ్ళకు బహుమతులను ఇస్తారు. ఇప్పుడు 3 సంవత్సరాలనుండి కుక్కల పోటీలని నిర్వహిస్తున్నారు. ఈ కుక్కల పోటీలలో కుక్కకు ముందు ఒక కుందేలు బొమ్మను తాడు కట్టి లాగుతారు. దాని వెనక కుక్క ఎంత తొందరగా పరుగెడుతుందో దానికి పందెంబహుమతిని ఇస్తారు. ఈ పోటీకోసం కుక్కలను చాలా బాగా పెంచుతారు.

మా ఊరిలో కవి పండితులు లేరు. కాని నరసింహ రెడ్డి అనే వ్యక్తి కవితలు రాసేవాడు అని అంటున్నారు. మా ఊరి చాలా మంది అక్షరాస్యులే. కాని వారికి తగిన ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎంతో ఉన్నత చదువులు చదివిన వారు కూడా మా ఊరిలో కూలి పని చేసుకుంటున్నారు. అందరు చదువుకోవడం వల్ల వ్యవసాయంలో పంటపొలాలకు పశు వ్యాధులకు తగిన రసాయనాలను వాడుతున్నారు. అక్షరాస్యత ఉండడం వల్ల ఒక వైపు మంచివున్నా తగిన ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. మా ఊరిలో చదువుకోవడం వల్ల ఉద్యోగం లేకపోయిన మంచి ప్రవర్తనను నేర్పుతుంది. దాని వల్ల వ్యక్తుల మధ్య అనుబంధాలు మరియు స్నేహసంబంధాలు బలపడుతున్నాయి.

## 6) తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం

తెలంగాణ ఉద్యమంలో మా ఊరివాళ్ళు ఎవరు పాల్గొనలేదు. కాని తెలంగాణ ఉద్యమ ప్రభావం మా ఊరిపై possitive గానే ఉంది. ప్రస్తుత సర్పంచులు ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. TRS పార్టీ ఉద్యమ నాయకులు చాలా మంది ఉన్నారు

తెలంగాణ వచ్చినప్పటి నుంచి మా ఊరిలో చాలా మార్పులు జరిగాయి. అవి.

* అప్పుడు ఊరిలో ఒక ఇంటికి కూడా బాత్రూమ్‌లు ఉండేవి కావు. కాని ఇప్పుడు ప్రతి ఇంటికి బాత్రూమ్‌లు ఉచితంగా కట్టించారని వాటి అందరు వాడుతున్నారని ప్రజలు చెప్తున్నారు.

- అప్పుడు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేసేవారు. ఇంటి ప్రక్కల ఎక్కడచూసినా చెత్తకుప్పలే ఉన్నాయి. కాని ఇప్పుడు తెలంగాణ పార్టీ నాయకులు చెత్తడబ్బాలను ఇచ్చి దానిలో చెత్తను వెయ్యమంటున్నారు. పారిశుధ్య కార్మికులను నియమించి గ్రామపంచాయితీ ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్నారు.

- అప్పుడు ఊరిలో మొత్తానికి 2-3 కరెంటు స్తంభాలు ఉండేవి. వాటికి గుడ్డి దీపాలు ఉండేవి. కాని ఇప్పుడు ఊరిలో రోడ్డుకు ఇరువైపుల స్తంభాలను ఏర్పాటుచేసి వాటికి మంచి బల్బులను పెట్టారు. వాటిని గ్రామ సర్పంచు నెలకు

ఒక సారి చెక్ చేస్తాడు. దానితో ఊరంత కళగా ఉంటుంది.
రాత్రి వేళల్లో కరెంట్ పోయినా సోలార్ బల్బులను ఏర్పాటు
చేసారు.

పాఠశాలలో 4 మాత్రమే తరగతి గదులు ఉండేవి. దానివల్ల
పిల్లలకు చదువుకోవడానికి ఇబ్బందిగా ఉండేది. తెలంగాణ
వచ్చిన తరువాత వేరే బిల్డింగును కట్టించారు. మరియు స్కూలు
వెళ్ళడానికి వెహికల్ వేయించారు. స్కూలలో కరెంట్ సప్లయ్
చేయించారు. అప్పుడు స్కూలలో ప్రైవేటుగా విద్యావాలంటీర్
లను పెట్టేవారు. ఇప్పుడు Government Teachers
ను [illegible] పెట్టారు.

మా ఊరిలో ఒకటే వాటర్ ట్యాంక్ ఉండేది, దానివల్ల రెండు
రోజులకు ఒక్కసారి నీళ్ళు వదిలేవారు. కాని ఇప్పుడు
వాటర్ ట్యాంకు కట్టించారు. ప్రతి రోజు మిషన్ భగీరథ నీళ్ళు
వదులుతున్నారు.

స్మశాన వాటికను కట్టించారు.
రైతు వేదికను కట్టించి వ్యవసాయ రంగానికి సహాయపడుతున్నారు.
రోడ్లను బాగుచేయించారు.
పాఠశాలలో బాత్రూమ్స్ కట్టించారు.
రోడ్డు పక్కన చెట్లను నాటించారు. వాటికి రోజు నీళ్ళు
పోయడానికి ఊరిలో వారికి కూలీలు దొరికాయి. మంచి
ప్రకృతి మరియు ఆరోగ్యం దొరికింది.

* ఇంతకు ముందు బస్టాండు లేకుండేది. ఇప్పుడు బస్టాండు
-ను కట్టించారు.

* బతుకమ్మ చీరలను ఇస్తున్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి
నుంచి ఊరిలో బతుకమ్మ పండుగను ఏర్పాటుచేస్తున్నారు.

- రైతులకు కావలసిన కరెంటు సమయం పెరిగిందని అంటున్నారు.